## విజయ కృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం


విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమను సత్కరిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం

**పామూరు,మార్చి17(ఆంధ్రప్రభ):** మండలానికి చెందిన డాక్టర్ చెనికల శ్రీనివాసులు సోమవారం విజయవాడలో నూతనంగా విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బోండా దారపనేని చెనికల శ్రీనివాసులను అభినందించారు. అనంతరం చెనికల శ్రీనివాసులు బోండాను, దారపనేనిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతలపాటి బాల వెంగయ్య, లక్ష్మయ్య, రాము, వెంకటేశ్వర్లు,చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, వెంకటయ్య, మల్లికార్జునరావు, డబ్బుగోట్టు కృష్ణయ్య, మానం మల్లికార్జునరావు, కార్డియాలజిస్ట్ డాక్టర్ చెనికల నాగార్జున , భాను హాస్పిటల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ శ్రీనివాస్. పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల తనిఖీ

**తాళ్లూరు,మార్చి17(ఆంధ్రప్రభ):** మండలంలోని ఆరు పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారి జి .సుబ్బయ్య సోమవారం తనిఖీ చేయడం జరిగింది. తాళ్లూరులోని శ్రీ సరస్వతి హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల తూర్పు గంగవరం లోని జిల్లాపరిషత్ హై స్కూలు , శ్రీ జాహ్నవి హై స్కూలు తనిఖీ చేయడం జరిగింది. మండలంలో పదవ తరగతి విద్యార్థులు 818 మందికి గాను 808 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు పరీక్షా కేంద్రాల్లోని వసతుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## 20న సీపీఎం డివిజన్ స్థాయి సమావేశం

**హనుమంతునిపాడు,మార్చి17(ఆంధ్రప్రభ):** ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 20న కనిగిరిలో జరగనున్న సీపీఎం డివిజన్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు బడుగు వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో హనుమంతాపురం లో ఆదివారం గోడపత్రాలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టుకు రెండువేల కోట్లు కేటాయించాలని దొనకొండ పారిశ్రామికవాడ, కనిగిరి నిమ్జ్ తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, లాబాన్, ఆమోస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీకై ఎగసిపడిన మంటలు

**పీసీపల్లి,మార్చి17(ఆంధ్రప్రభ):** అల్పాహారశాలలో గ్యాస్ లీకై మంటలు ఎగసిపడటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సంఘటన పెదఇర్లపాడులో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ కూడలిలో స్థానికుడు రవిఅల్పాహారశాల నిర్వహిస్తున్నారు. సాయంత్రం టిఫిన్ తయారు చేస్తుండగా గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయి. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల దుకాణాల యజమానులు నీళ్లు, మట్టి, తడిపిన గోనె సంచులు తీసుకొచ్చి వాటిని అదుపు చేయడంతో అక్కడి వారు ఊపిరి పీల్చుకున్నారు.

## 10 పరీక్షా కేంద్రాల తనిఖీ

**కొమరోలు,మార్చి17(ఆంధ్రప్రభ):** మండలంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న మూడు పరీక్షా కేంద్రాలను గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య సోమవారం తనిఖీ చేశారు.నరేష్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సర్వేట్ హైస్కూల్ లలో భద్రత ఏర్పాట్లను ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షల బందోబస్తును పటిష్ఠంగా నిర్వహిస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామని సీఐ తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


డీటీకి వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

**యర్రగొండపాలెం,మార్చి17(ఆంధ్రప్రభ):** పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని కోరుతూ ఏపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ యర్రగొండపాలెం యూనిట్ అధ్యక్షులు డిసిహెచ్ బాదరయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం తహశిల్దార్ కార్యాలయం ఎదుట ఆ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిప్యూటి తహశిల్దార్ నలగాటి మల్లికార్జున నాయుడుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డిసిహెచ్ బాదరయ్య మాట్లాడుతూ గత పిఆర్సిలో తగ్గించిన ఆడిషనల్ క్వాంటాం ఆఫ్ పెన్షన్ పూర్వ పద్దతిలో 70 సంవత్సరాలకు పది శాతం,75 సంవత్సరాలకు 15 శాతంగా పునరుద్ధరణ చేసి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ కార్డుపై కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం నిరాకరిస్తున్నట్లు తెలిపారు.మెడికల్ రియంబర్స్మెంట్ పై వైద్యం చేయించుకోవాలని చెబుతున్నట్లు పేర్కొన్నారు.అయితే ఆర్థిక వెసులుబాటు లేక వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. పెన్షన్లో ఈహెచ్ఎస్ కింద రూ.300 మినహాయిస్తున్నట్లు గుర్తు చేశారు.అయినను తమకు ఈ హెచ్ఎస్ కార్డుపై నగదు రహిత వైద్యం అందడం లేదన్నారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఈహెచ్ఎస్ కార్డుపై నగదు రహిత వైద్యం పూర్తి స్థాయిలో అందేలా చూడాలని కోరారు.11వ పిఆర్సి బకాయిలు వెంటనే ఇప్పించాలని కోరారు. జీవిత చర్మాంక దశలో ఉన్న వృద్ధులమైన తమ సమస్యలను పరిష్కరించి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి టివిఎస్ సత్యనారాయణ, కోశాధికారి షేక్ అమీనా సాహెబ్,పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్ర


కరపత్రాలు అందజేస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

**కురిచేడు,మార్చి17(ఆంధ్రప్రభ):** ఈనెల 19 న అగ్రిగోల్డ్ బాధితులను కన్నీటి పాదయాత్ర విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి ధర్నా చౌక్ వరకు జరుగుతుంది అని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ అగ్రిగోల్డ్ బాదితులు పాపిశెట్టి నాసరయ్య సోమవారం కురుచేడులో కరపత్రాలు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు.అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలు పాల్పడి పది సంవత్సరాల తొమ్మిది నెలలు గడిచిందని, గత తెలుగుదేశం ప్రభుత్వం యదార్థ ప్రతిపాదన కంపెనీ ఆస్తులు అటాచ్మెంట్ చేపట్టినప్పటికీ బాధితులకు డిపాజిట్లు చెల్లింపు చేయటంలో విఫలమైందని, అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన మాట తప్పి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను గాలికి వదిలేసిందని, ఆత్మహత్యకు పాల్పడ్డ వారి ఇళ్లకు పది లక్షలు పంపుతామని ఇచ్చిన మాటను మర్చిపోయి నిలువునా మోసం చేసిందని విమర్శించారు. అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ ఆస్తులు అన్ని బాధితులకు డిపాజిట్లు చెల్లిస్తామని వాగ్దానం చేసింది ప్రభుత్వం సానకూలంగా ఉన్నప్పటికీ తొమ్మిది మాసాల కాలయాపన జరిగింది. నెల్లూరు ప్రకాశం మరికొన్ని జిల్లాల్లో కోట్లాది అగ్రిగోల్డ్ ఆస్తులు కొల్లగొట్టడంతో బాధితుల మరోసారి తీవ్ర భయాందోళన నెలకొన్నాయి. రాష్ట్రప్రభుత్వం బాధితుల సమస్యలు సామరస్యంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## 10వ తరగతి పరీక్షలకు 11 మంది విద్యార్థులు గైర్హాజరు


పరీక్షా కేంద్రం వద్ద ఉన్న విద్యార్థులు

**యర్రగొండపాలెం,మార్చి17(ఆంధ్రప్రభ):** పట్టణంలో సోమవారం ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు గాను యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెయిన్బో ఉన్నత పాఠశాల, చైతన్య ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల, నలంద ఉన్నత పాఠశాల, కృష్ణవేణి ఉన్నత పాఠశాలలలో కలిపి మండల వ్యాప్తంగా మొత్తం 899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 11 మంది గైర్హాజరై 888 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవోపి ఆంజనేయులు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మంచినీటి సౌకర్యం, విద్యుత్,ఫ్యాన్లు,లైట్లు, వైద్యం తదితర సౌకర్యాలు కల్పించామన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసినట్లు తెలిపారు. మొత్తం మీద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షనిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు

**పుల్లల చెరువు, మార్చి17 (ఆంధ్రప్రభ):** మండలంలో సోమవారం జరిగిన ప దవ తరగతి పరీక్షలకు ఐదు మంది వి ద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఎం ఈవో1 శామ్యూల్ జాన్ తెలిపారు.మండలంలోని పిడికిటివానిపల్లి, పుల్లల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు.రెండు పరీక్షా కేంద్రాలలో 402 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సివుండగా,పరీక్షకు 397 మంది విద్యార్థులు హాజరయ్యారు.అందులో పివిపల్లి పరీక్షాకేంద్రాల్లో ముగ్గురు,పుల్లల చెరువు పరీక్షాకేంద్రాల్లో ఇద్దరు గైర్హాజరు అయ్యారు.ఒకరు (సిడబ్ల్యూఎస్ఎన్)విద్యార్థికి మినహాయింపు ఉందని ఆయన తెలిపారు.

## ఎంపీడీవోని మర్యాదపూర్వకంగా కలిసిన మండల టీడీపీ నేతలు


ఎంపీడీవోతో మాట్లాడుతన్న టీడీపీ నేతలు

**వెలిగండ్ల,మార్చి17(ఆంధ్రప్రభ):** మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రజా సమస్యలు ఇతర సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా తో చర్చించి ప్రజా సమస్యలను పరిష్క రించాలని కోరారు.ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎంపీడీవో ని కలిశారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన ఋణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై ఋణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు ఋణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు ఋణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 మార్చి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. ఋణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942513844 | అన్నవరపు శ్రీకాంత్ | తండ్రి వెంకటేశ్వర్లు | 4-29-3, పొదిలి, తూర్పు పాలెం ప్రకాశం ఆంధ్రప్రదేశ్- 523240 | 16-11-2024 | 577,557.21 |

**వేలం తేది : 27 మార్చి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్